ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, జూన్ 29 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు కళాకారులు ఒడిస్సీ, భరతనాట్య నృత్య ప్రదర్శనలతో సందర్శకులను అలరించారు. బెంగుళూరు నుంచి విచ్చేసిన ప్రతిభ రామస్వామి శిష్య బృందం అవంతిక, ధన్య, పూజ, సంజన, శ్రావ్య పలు అంశాలను భరతనాట్య రూపకంలో నర్తించి అలరించారు. అనంతరం కోల్‌కతా విచ్చేసిన ఒడిస్సీ నృత్యకారిని ఆత్రేయీ దత్త మంగళాచరణ్, మధురాష్టకం, మోక్ష అంశాలను ప్రదర్శించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

సురక్ష ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంజులారెడ్డి

కొండాపూర్, జూన్ 29 : అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజులారఘునాథరెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం ఆమె డివిజన్ పరిధిలోని సురక్ష ఎన్‌క్లేవ్‌లో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలి

● అధికారుల సమీక్షా సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మియాపూర్ , జూన్ 29 : వర్షాకాలంలో జీహెచ్ఎంసీ అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించి ముంపు సమస్యల్లేకుండా చర్యలు చేపట్టాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. వరద నీటి ప్రవాహంతో పాటు నాలాల పద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. శనివారం బాలానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబు రావు, డీసీ రమేశ్, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలు, బస్తీ వాసుల నుంచి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలాల్లో డీసిల్టింగ్, వ్యర్థాల తొలగింపు ద్వారా వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కేపీహెచ్‌బీ కాలనీలోని ఫేస్ 1,2లో పార్కు పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రగతి నగర్ రిటర్నింగ్ నాలాను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. పలు కాలనీల్లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనులపై ప్రతిపాదనలను రూపొందించాలని, నిధుల సమీకరణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి వెంకటేశ్ చౌదరి, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలానగర్ వార్డు కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని ఫేజ్-3 శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పుత్రకామేష్టియాగం, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

పేదలకు కొండంత అండ.. సీఎంఆర్ఎఫ్

● శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



వెంకటనరేశ్‌కు ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జూన్ 29 : కార్పొరేట్ దవాఖానల్లో మెరుగైన వైద్యసేవలందించేందుకు సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తున్నదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డు ప్రాంతానికి చెందిన వెంకటనరేశ్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 55 వేల ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే గాంధీ శనివారం తన నివాసంలో బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా కొండంత అండగా నిలుస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్

దుండిగల్,జూన్ 29 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శనివారం 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ కాలనీలోని 2సీ వీధిలో రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం రెడ్డీస్ ఎవెన్యూ కాలనీలోని 1ఏ,1బి,1సీ వీధుల్లో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రణయ యాదవ్, మున్సిపల్ ఇంజనీర్ అరుణ్, రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురునాథ్, జనరల్ సెక్రటరీ చుక్క సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ధనుంజయ్, ట్రెజరర్ మురళి, జగన్ మోహన్, కాలనీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నాలా ఆక్రమణలను ఉపేక్షించం

● శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి హెచ్చరిక

మియాపూర్ , జూన్ 29 : వర్షాకాలంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. నాలాలు ఎక్కడ ఆక్రమణలకు గురైనా ఉపేక్షించవద్దని తక్షణమే కూల్చివేయాలని స్పష్టం చేశారు. చందానగర్ సర్కిల్ పరిధిలో శనివారం ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళికావిభాగం, పారిశుధ్యం, బయోడైవర్సిటీ విభాగాల అధికారులతో కలిసి జడ్సీ ఉపేందర్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. మాదాపూర్‌లోని ఏసీ బస్టాప్, హఫీజ్‌పేట్ తమ్మిడికుంట చెరువు, కొండాపూర్ ఆర్టీపీ కార్యాలయం, కొత్తగూడ అండర్ పాస్, మాదాపూర్ 100 ఫీట్ల రోడ్, అండర్ పాస్, మియాపూర్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు చౌరస్తా, నడిగడ్డ తండా ప్రాంతాల్లో పర్యటించి రహదారులపై నీరు నిలుస్తున్న, ఇరుకైన ప్రాంతాలను పరిశీలించారు.

చందానగర్ సర్కిల్ పరిధిలో అధికారులతో కలిసి పర్యటిస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

తమ్మిడికుంట చెరువు ఔట్‌లెట్ వద్ద వ్యర్థాలను తక్షణమే తొలగించాలని, నాలాపై ఉన్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్ కన్వెన్షన్ రహదారిని మార్కువుట్ చేయాలని, వాహనాల రద్దీని తట్టుకునేలా అవసరాన్ని బట్టి విస్తరించాలని జడ్సీ పేర్కొన్నారు. రహదారుల విస్తరణకు అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఈ శంకర్, ఈఈ రాజు, ఏసీపీ రాజ్‌కుమార్, ఈఈ మల్లిఖార్జున్, డాక్టర్ కార్తిక్, డీఈ శ్రవంతి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

భూసేకరణను వేగవంతం చేయాలి..: జడ్సీ

అనుమతి లేకుండా.. చేపడుతున్న నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ అనుమతులను ప్రభుత్వం సులువు చేసిందని నిర్మాణదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో జడ్సీ ఉపేందర్‌రెడ్డి శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి విస్తరణ, భూసేకరణ, జంక్షన్ల సుందరీకరణ, భవన నిర్మాణ అనుమతుల అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్న జోన్‌లో రహదారుల విస్తరణను ప్రాధాన్యతగా చేపట్టాలన్నారు. ఇందుకోసం భూసేకరణను వేగవంతం చేయాలని, ప్రభుత్వం కల్పించిన టీడీఆర్ వెసులుబాటును యజమానులకు వివరించాలని జడ్సీ పేర్కొన్నారు. సమావేశంలో సీపీ మల్లికార్జున్, ఏసీపీ సురేందర్‌రెడ్డి, ఇతర ఏసీపీలు, న్యూక్ ఇంజినీర్లు, ఏసీపీలు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని వినతి

కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహాత్మాగాంధీ నగర్ వాసులు

మియాపూర్, జూన్ 29 : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీలను పూర్తి చేయించాలని కాలనీవాసులు కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీ సరిగా లేక మురుగు నీరు రోడ్లపైకి వచ్చి, తీవ్ర అసౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ అధికారులతో సంప్రదించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

వీఎన్ఆర్ వీజేఐఈటీ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు

దుండిగల్, జూన్ 29 : ప్రగతినగర్(బాచుపల్లి) పరిధిలోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్ఆర్ వీజేఐఈటీ) కళాశాలకు అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థ ఐఎస్ఓ-21001:2018 ప్రమాణపత్రం లభించిందని కళాశాల యాజమాన్యం తెలిపింది. కళాశాల ప్రధానాధ్యాపకులు ఆచార్య సీడీ నాయుడు, విజ్ఞానజ్యోతి సంస్థ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్‌బాబు సర్టిఫికెట్‌ను ప్రదర్శించి హర్షం వ్యక్తం చేశారు. గతంలోనే ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ పొందిన తమ కళాశాల రాష్ట్రంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఒకటిగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. డీన్ ఆచార్య చెన్నకేశవరావు, ఆచార్య బీడీవీ చంద్రమోహన్‌రావు పాల్గొన్నారు.

కళాకారుల భరతనాట్యం.. భళా!

మాదాపూర్, జూన్ 29: తంజావూరు యువరాజు అలరించిన ఆచార్యత్రయం భరతనాట్యం.. సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నది. మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో అధ్యక్షురాలు, పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు. తొలుత విష్ణు సహస్రనామం, లక్ష్మీఅష్టోత్తరం, అన్నమయ్య అష్టోత్తరం, శ్రీ నందకాయ వంటి అంశాలతో కూడిన సంకీర్తనలకు విభావరి డ్యాన్స్ అకాడమీ సముద్రాల మాధవి రామానుజం శిష్యబృందం సంయుక్తంగా పుష్పాంజలి, రామానుజ వైభవం, అలరింపు, ఉన్నతోన్నతుడు, శ్రీ వేంకటేశ్వర వైభవం, యతిపతి జైత్ర యాత్ర, ఆచార్యత్రయం, డ్యాన్స్ బాలే అనే ప్రసిద్ధి చెందిన సంకీర్తనలకు భరతనాట్య ప్రదర్శన చేసి ఆహుతులను అలరించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానంతో పాటు ప్రసాద వితరణ గావించారు.

పదవీ విరమణ పొందిన సిబ్బందికి సన్మానం

కొండాపూర్, జూన్ 29 : కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఆర్ఐ ఎస్ఏ సత్తార్, ఏఆర్ఎస్ఐలు నందన్ శివరామ్, పీ నారయణను శనివారం కమాండెంట్ సీ. సన్నీ సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్‌లు బీవీ రెడ్డి, సుబ్రమణ్యం,అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, రహమాన్, పార్థసారథి, సీతారాం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిల్వర్ మెడల్ సాధించిన బెటాలియన్ కానిస్టేబుల్‌కు ప్రశంసలు

10వ తెలంగాణ స్టేట్ షూటింగ్ కాంపిటీషన్‌లో 50 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన కొండాపూర్‌లోని 8వ బెటాలియన్ కానిస్టేబుల్ ఈ. రాజ్‌కుమార్‌ను శనివారం బెటాలియన్ కమాండెంట్ సీ సన్నీ అభినందించారు. భవిష్యత్‌లో మరింతగా రాణించి బెటాలియన్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్నారు.

తలసీమియా బాధితులకు అండగా నిలవాలి

రక్తదాన శిబిరాన్ని విద్యార్థులతో కలిసి ప్రారంభిస్తున్న డాక్టర్ కె. పిచ్చిరెడ్డి

మాదాపూర్, జూన్ 29: విద్యార్థుల్లో సమాజ స్పూర్తిని పెంచడంతో పాటు సామాజిక బాధ్యతను పెంచడమే లక్ష్యంగా మెరిడియన్ ఇంటర్‌నేషనల్ స్కూల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ కె. పిచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసీమియా వ్యాధిగ్రస్తులకు వార్షిక రక్తదాన కార్యక్రమాలతో వారికి సేవ చేసిన వారమవుతామన్నారు. మనం ఇచ్చే రక్తంతో తలసీమియాతో బాధితుల ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. 100 మందికి పైగా దాతలు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు మేఘన గోరుకంటి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

'నీట్' గా తప్పకోండి..

యూత్ కాంగ్రెస్ నిరసన ప్రదర్శనలో పాల్గొన్న బండి రమేశ్, తదితరులు

మియాపూర్, జూన్ 29 : నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. తగినంత వ్యవస్థ ఉండి సరిగా పరీక్ష నిర్వహించలేదని కేంద్రం ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహిస్తాయని పేర్కొన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం కూకట్‌పల్లిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నేత సునీల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బండి రమేశ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష లీక్ కావటంతో ఎందరో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కృష్ణా రాజ్‌పుత్, సచిన్, రాహుల్‌సింగ్, యశ్వంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో చైన్ స్నాచర్..?

దుండిగల్, జూన్ 29: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన దొంగను ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. నిందితుడు రాజస్థాన్‌కు చెందిన 42 ఏండ్ల వ్యక్తిగా గుర్తించి కొంపల్లిలో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది. జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో ఈనెల 25న ఉషోదయకాలనీలో ఓ మహిళ మెడలోంచి 3 తులాలు బంగారు గొలుసు, జీడిమెట్ల పీఎస్ పరిధిలో ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును అపహరించిన నిందితుడు అంతకుముందు రోజు బాచుపల్లి పీఎస్ పరిధిలోని ఇన్‌కాయిస్ చౌరస్తా వద్ద మరో మహిళ మెడలోని బంగారు గొలుసును అపహరించిన నేపథ్యంలో పోలీసులు కేసు దర్యాప్తు ముమ్మరం చేశారు. శనివారం నగర శివారు కొంపల్లిలో ఎస్ఓటీ పోలీసులకు నిందితుడు చిక్కినట్లు సమాచారం. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తున్నది.

నిరుపేదలకు వరం.. సీఎం సహాయ నిధి

● కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పూర్ణచందర్ రాజుకు ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల, జూన్ 29 : ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న నిరుపేదలకు వరమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారానికి చెందిన ఇందుకూరి పూర్ణచందర్ రాజు కుమార్తె అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. ఆపరేషన్ కోసం డబ్బులు లేకఎమ్మెల్యే వివేకానంద్‌ను సంప్రదించారు. స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.50 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. శనివారం ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్‌లోని ఆయన నివాసం వద్ద పూర్ణచందర్ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మీపతిరాజు, సత్తిబాబు, గిరిబాబు, నర్సింహా, వెంకటపతి రాజు, చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

కుక్కకాటుకు గురైన చిన్నారి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

దుండిగల్ : గత ఏడాది డిసెంబర్‌లో కుక్కకాటుకు గురైన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ వార్డు భండారి లేఅవుట్‌కి చెందిన సోమశ్రీ కుటుంబసభ్యులకు శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి సహృదయత చాటుకున్నారు. పాప యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 27వ డివిజన్ బండారి లేఅవుట్‌లో పెండింగ్‌లో ఉన్న పనులపై ఎమ్మెల్యేను స్థానిక కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీవాసులు కాంతారావు, విజయరవీంద్రరావు, రోజా, లక్ష్మీకుమారి, రవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలుగు లెక్చరర్ హైమావతికి సన్మానం

దుండిగల్,జూన్ 29 : కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో తెలుగు ఉపన్యాసకురాలిగా పనిచేస్తున్న ఆర్.హైమావతి పదవీ విరమణ కార్యక్రమం శనివారం కళాశాల ప్రాంగణంలో జరిగింది. జిల్లా విద్యాధికారి కిషన్ విచ్చేసి హైమావతి సేవలను కొనియాడారు. ప్రిన్సిపాల్ తిరుపతయ్య, అధ్యాపకులు డాక్టర్ రమేశ్, ఐలయ్య, ఉపేందర్, వెంకటేశ్వర్లు, కవిత, పరశురాములు,వాసవి,సరిత,ఇనోక్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 29: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ రాజేందర్‌కుమార్ అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు న్యూ హనుమాన్ నగర్ కాలనీలో పారిశుధ్య పనులను శనివారం కమిషనర్ పరిశీలించి పరిసరాలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

'కాంటినెంటల్'లో జాతీయ గ్యాస్ట్రో ఎంటరాలజీ సదస్సు

శేరిలింగంపల్లి, జూన్ 29: గ్యాస్ట్రో ఎంట్రాలజీలో వస్తున్న సరికొత్త వైద్యసేవలు, వ్యాధుల నిర్మూలనకు సంబంధించిన పలు వైద్య విధానాలపై గచ్చిబౌలిలోని కాంటినెంటల్ దవాఖానలో శనివారం 'జాతీయ గ్యాస్ట్రో ఎంటరాలజీ' సదస్సు నిర్వహించారు. దవాఖాన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గురు.ఎన్.రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సును అమెరికాకు చెందిన మయో క్లినిక్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు సంయుక్తంగా నిర్వహించారు. సదస్సులో భాగంగా దేశ,విదేశాలకు చెందిన 500 మంది డాక్టర్లు, ప్రొఫెసర్లు, మేధావులు సదస్సులో పాల్గొని, గ్యాస్ట్రో ఎంటరాలజీలో వస్తున్న సరికొత్త వైద్య సేవలు, వ్యాధుల నిర్మూలన ప్రక్రియలపై లోతుగా చర్చించారు. జన్యు శాస్త్రంలో వేగంగా వస్తున్న ఆవిష్కరణలు, వాటి ద్వారా మారుతున్న వైద్య విధానాలు, భవిష్యత్తులో వైద్యరంగాన్ని మరో మెట్టుపైకి తీసుకువెళ్ళేందుకు అవసరమైన విశేషాలను ప్రతినిధులు పంచుకున్నారు. గ్యాస్ట్రో ఇంటెస్టినల్ క్యాన్సర్లు, పెద్దపేగు, అన్నవాహిక, కడుపు, పాంక్రియాస్ క్యాన్సర్లను ముందుగానే గుర్తించే పరీక్షలు, వాటికనుగుణంగా చేసే అడ్వాన్స్ ట్రీట్‌మెంట్ వివరాలను వెల్లడించారు.

సదస్సులో పాల్గొన్న దేశ, విదేశీ ప్రతినిధులు

ఎంఎల్ఆర్ఐటీ కళాశాలకు అవార్డులు

అవార్డులు పొందిన ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

దుండిగల్, జూన్ 29 : మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాల పలు అవార్డులను దక్కించుకుంది. కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నగరంలోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగి ప్రత్యేక కార్యక్రమంలో యాన్యూవల్ ఎక్సలెన్స్ అవార్డులను అందజేశారు. ఇందులో ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శ్రీనివాసరావుకు బెస్ట్ ప్రిన్సిపాల్‌గా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వేదవిద్యకు బెస్ట్ సపోర్టింగ్ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్‌గా, ఆజ్మీర కిరణ్‌కు బెస్ట్ యంగర్ రీసెర్చర్ అవార్డుతో పాటు చిన్నస్వామికి బెస్ట్ ఇన్నోవేటివ్ రీసెర్చ్‌గా, కళాశాలలో సీఎస్ఈ విద్యార్థి దివ్యశ్రీకి బెస్ట్ సొసైటీ ఔట్‌రీచ్ అవార్డు వచ్చినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజారామయ్యర్ చేతుల మీదుగా వారు ఆవార్డులు అందుకున్నట్లు కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా కళాశాల ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ మర్రి శ్రేయారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి, అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISRTICT AT: KUKATPALLY
O.S.No. 884 of 2024

BETWEEN:
S.M.Azizuddin and 07 others.
...Petitioners/Plaintiffs.
AND
Nimmala Prakash and 11 others.
... Respondents/Defendants.

NOTICE

Please take notice that the plaintiffs filed suit for declaration and perpetual injunction against defendant Nos.1 to 12. The Hon'ble Court ordered substitute summons for the following defendants No.9 to 12.

1. Shameem Ara, W/o.Late Dr. Md. Nooruddin, Aged about:65 years, Occ:Household, R/o. 3-350, Adityanagar, B-Block, . New Hafeezpet, Miyapur, R.R.District.
2. Mohd. Rafeeuddin, S/o.Late Dr. Md. Nooruddin, Aged about:42 years, Occ: Business, R/o.3-350, Adityanagar, B-Block, New Hafeezpet, Miyapur, R.R.District.
3.Raheela Noor, D/o.Late Dr.Md.Nooruddin, Aged about: 40 years, Occ:Business, R/o. 3-350, Adityanagar, B-Block, New Hafeezpet, Miyapur, R.R.District.
4. A